RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 66 ఆదివారం 19 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## రెండేళ్లు గడుస్తున్నా

# అధికారుల పని తీరు మారట్లేదు

- రేవంత్ రెడ్డి అధికారులపై ఆగ్రహం
- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- కొందరు ముఖ్యకార్యదర్శులు, భాగాధిపతుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి
- పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం
- సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని ఆదేశాలు
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు



సీఎస్, సీఎంవో కార్యదర్శులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి కొందరు ముఖ్యకార్యదర్శులు, విభాగాధిపతుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండేళ్లు గడుస్తున్నా కొందరు అధికారుల పనితీరు మారట్లేదని, అధికారులు అలసత్వం వీడి పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని హెచ్చరించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తేనే పనులు

- మిగతా 2 లో

### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

## కొత్త టీచర్స్ ఫెడరేషన్




- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీచర్ల కోసం కవిత కొత్త సంఘం
- ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీ అమలు చేయాలన్న కవిత
- రిటైర్డు ఉద్యోగులకు ప్రయోజనాలకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆగ్రహం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపు నుంచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వరకు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తగా ఆవిర్భవించిన

- మిగతా 2 లో

## దీపావళి ప్రయాణానికి 'బంద్' అడ్డంకులు



- బస్‌స్టేషన్లలో పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు
- రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న బీసీ బంద్
- జూబ్లీహిల్స్ బస్ స్టేషన్‌లో డిపోలకే పరిమితమైన బస్సులు
- ఎక్కడికక్కడ స్తంభించిపోయిన జనజీవనం

బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ

- మిగతా 2 లో

## అంబర్ పేట ర్యాలీలో కిందపడిన వీహెచ్

- బీసీ బంద్‌కు మద్దతుగా అంబర్‌పేటలో ర్యాలీ
- బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్
- సీనియర్ నేత హనుమంతరావు
- వీహెచ్‌ను లేపి సపర్యలు చేసిన నాయకులు



2 లో..

## గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం




- త్రుటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు
- గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో చెలరేగిన మంటలు
- బోగీ నుంచి పొగలు రావడంతో రైలు నిలిపివేత
- ఘటనలో మూడు కోచ్‌ల దగ్ధం
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసుల వెల్లడి
- అగ్నిప్రమాద కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తుం

పంజాబ్‌లో ప్రయాణికులతో వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించినా, సిబ్బంది అప్రమత్తతతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన సిర్హింద్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే... - మిగతా 2 లో

## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు



- పార్టీ నేతలకు హీరో విజయ్ ఆదేశం
- ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని టీవీకే నిర్ణయం
- కరూర్ తొక్కిసలాట మృతులకు నివాళిగా ఈ పిలుపు
- పార్టీ శ్రేణులు ఎవరూ సంబరాలు జరుపుకోవద్దని కోరిన విజయ్
- గత నెలలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది దుర్మరణం
- ప్రస్తుతం ఈ ఘటనపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణ
- మృతుల కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల పరిహారం ప్రకటన

నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో కరూర్ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని - మిగతా 2 లో

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ




రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల

- మిగతా 2 లో

## ధాన్యం కొనుగోలు

# పండుగలా జరగాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన



రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హెూటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని

- మిగతా 2 లో

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే అజెండాగా

- మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన
- మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటన
- విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం
- ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యావిధానాలపై అధ్యయనం
- పలువురు ఆస్ట్రేలియా మంత్రులు, పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు



రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 19 - 10 - 2025

# సంపాదకీయం

## శాంతి ఆశలు!



ఈజిప్ట్ షర్మ్ అల్ షేక్‌లో ఎంతో ఆర్భాటంగా జరిగిన శిఖరాగ్ర శాంతి సదస్సుకు భారత ప్రధానమంత్రి ఎందుకు వెళ్ళలేదు? తనతోపాటు, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్‌ను కూడా అమెరికా అధ్యక్షుడు ఆహ్వానించడం మోదీకి నచ్చలేదా? ఇజ్రాయెల్%–%హమాస్ మధ్య ట్రంప్ బలవంతంగా కుదిర్చిన శాంతి ఒప్పందాన్ని అమెరికా ఆప్తమిత్రదేశాల అధినేతలకంటే ఘనంగా కీర్తించిన నరేంద్రమోదీ ఆ కార్యక్రమానికి వెళ్ళివుంటే భారత్%–%అమెరికా మధ్య ప్రస్తుతం నెలకొనివున్న వేడి కాస్తంత చల్లారేదని కొందరి భావన. ఒప్పందంలో కీలకపాత్ర పోషించిన టర్కీ, ఖతార్, అమెరికా, ఈజిప్ట్ వినా మిగతా దేశాధినేతలు, రాజులూ యువరాజులదంతా అక్కడ ప్రేక్షకపాత్రే. అయితే, కార్యక్రమానికి అతిథ్యం ఇచ్చిన ఈజిప్ట్ అధ్యక్షుడి ప్రసంగం మినహా, మాట్లాడమంటూ ట్రంప్ స్వయంగా ముందుకు తోసిన ఏకైకవ్యక్తి పాకిస్థాన్ ప్రధాని షరీఫ్. దీంతో ఉబ్బితబ్బిబ్బయిన పాక్ ప్రధాని ఈ వేదికగా మరోమారు తన విశ్వాస ప్రకటన చేశారు. ట్రంప్‌ను మహాద్భుతమైన అరుదైన వ్యక్తిగా కీర్తిస్తూ, ఈ శాంతి ప్రేమికుడిని తాను మళ్ళీ నోబెల్‌కు నామినేట్ చేస్తాననీ, ఇది కేవలం గాజాలో శాంతి సాధించినందుకు కాక, దక్షిణాసియాలోనే లక్షలాదిమంది ప్రాణాలను కాపాడినందుకని చిన్న షరీఫ్ ప్రకటించారు. మే నెలలో భారత్%–%పాక్ మధ్య ఘర్షణలను నిలువరించి, రెండు అణ్వాయుధ దేశాల మధ్య ఒక మహాయుద్ధం జరగకుండా ట్రంప్ చేశారని ఈ వ్యాఖ్యల అర్థం. ట్రంప్ తనను తెరముందుకు తెచ్చినందుకు కృతజ్ఞతగా ఈ మారు నేరుగా భారత్ పేరు ప్రస్తావించకుండానే ఆయనను కీర్తించి షరీఫ్ మంచి మార్కులు కొట్టేశారు. తాను కోరుకుంటున్నదే షరీఫ్ నోట వినబడుతుందని ట్రంప్‌కూ తెలుసు. అదిమాత్రమే కాక, గాజా శాంతి ఒప్పందం మరుసటి దశల అమలులో పాకిస్థాన్ ప్రముఖ పాత్ర పోషించబోతున్నదన్న సందేశం కూడా ఇందులో ఉన్నదని కొందరి వాదన. పశ్చిమాసియా పరిస్థితులను ప్రముఖంగా మార్చివేసే ఈ ఘట్టానికి, భారత ప్రధాని దూరంగా ఉండిపోవడం సరికాదని, ఇజ్రాయెల్ నుంచి ఇరాన్ వరకూ, అరబ్ దేశాలన్నింటితోనూ సత్సంబంధాలున్న మనం, అంతటి పెద్ద వేదిక మీద కనిపించివుంటే బాగుండేదన్న అభిప్రాయం కొట్టిపారేయలేనిది. వందిమాగధులంతా ట్రంప్‌కు జేజేలు పలికే ఈ కార్యక్రమానికి వెడితే తానూ ఏమి చేయాల్సివస్తుందో తెలుసు కనుకనే దూతను మాత్రమే పంపి మోదీ సరిపెట్టివుండవచ్చు. ఎట్టకేలకు ఈ శాంతి ఒప్పందం కుదిరినందుకు ప్రపంచమంతా సంతోషిస్తున్నా, కేవలం తొలి అడుగుపడి, ఇంకా అనేక కీలకదశలు దాటాల్సి ఉన్న తరుణంలో అపనమ్మకాలూ లేకపోలేదు. హమాస్ చెరలో ఉండిపోయిన ఇజ్రాయెలీ పౌరులు, ఇజ్రాయెల్ జైళ్ళలో మగ్గుతున్న పాలస్తీనా పౌరుల్లో ఐదోవంతుమంది బయటకు వచ్చిన ఆ దృశ్యాలు ఎంతో ఉపశమనం కలిగించాయి. ఇజ్రాయెల్ సైన్యాలు వెనక్కు తగ్గడం, ఎక్కడెక్కడో తలదాచుకున్న గాజాపౌరులు తిరిగి రావడం వంటి పరిణామాలు బాగున్నాయి. అయితే, ఒప్పందాలూ అవగాహనలను ఉల్లంఘించడం ఇజ్రాయెల్‌కు అలవాటే కనుక, అమెరికా అధ్యక్షుడు హితవుపలికినట్టు శాంతిని కడవరకూ కాపాడాల్సిన బాధ్యత ప్రధానంగా ఇజ్రాయెల్‌పైనే ఉంది. రెండేళ్ళ యుద్ధంలో పూర్తిగా నేలమట్టమైపోయిన గాజా భవితవ్యం గురించి కానీ, స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు ఊసు గానీ ఈ ఒప్పందంలో లేవు. హమాస్ చేతుల్లోనుంచి జీవించివున్న బందీలంతా విడుదలైనప్పటికీ, మిగతావారి మృతదేహాల అప్పగింత విషయంలో వివాదం సాగుతూనే ఉంది. నెతన్యాహూ చెబుతున్న లెక్కలకు, హమాస్ అప్పగింతలకు లెక్కసరిపోవడం లేదు. ఇరవై మృతదేహాలను తన దగ్గరే పెట్టుకొని హమాస్ కొత్త నాటకానికి తెరదీసిందని ఇజ్రాయెల్ ఆరోపణ. గాజాలో సామాన్యుల ప్రాణాలు తీస్తూ ఇజ్రాయెల్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న ఘటనలు కూడా వెలుగుచూస్తున్నాయి. నోబెల్ శాంతికోసం అల్లాడిపోతున్న ట్రంప్ మళ్ళీ హమాస్‌ను తప్పుబట్టడం ఆరంభించారు. బందీలంతా క్షేమంగా తిరిగి వచ్చేశారు కనుక, మృతదేహాల పేరిట ఇజ్రాయెల్ తిరిగి కయ్యానికి కాలుదువ్వే ప్రమాదం కనిపిస్తోంది. కట్టుదాటితే ఏ మాత్రం క్షమించేది లేదని ఇజ్రాయెల్‌ను ట్రంప్ ఘాటుగా హెచ్చరించినప్పుడే, ఈ ఒప్పందం నిలుస్తుంది.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అజెండాగా

మొదటిపేజీ తరువాయి – సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమ వుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు.వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్



వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

మొదటిపేజీ తరువాయి – సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.రైతులు సులభంగా వాట్సాప్‌లో "%ు×%" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ / ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్



కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్‌ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి – నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు.స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని




ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్

మొదటిపేజీ తరువాయి –

'తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్' ప్రారంభోత్సవం ఈ వ్యాఖ్యలకు వేదికైంది.బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి కవిత ఈ కొత్త ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఇప్పటికీ హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని, దీపావళి లోపు వాటిని చెల్లించాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని పాటిస్తూ, కేజీబీవీ టీచర్ల జీతాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా, గురుకుల టీచర్లపై హాస్టల్ డ్యూటీల భారం వేయకుండా, ప్రత్యేకంగా వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని అన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఒలింపిక్ పతకాల గురించి మాట్లాడే ముందు, పాఠశాలల్లో కనీసం పీఈటీ టీచర్లు లేరన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కవిత చురక అంటించారు. పీఈటీలు లేకుండా క్రీడల్లో పతకాలు ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీచర్లు కీలక పాత్ర పోషించారని, కోటి బతుకమ్మ జాతరను విజయవంతం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ గురువని, ఆయనే తనకు అత్యంత ఇష్టమైన ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. పాత సంఘాలతో కలిసి టీజేటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# దీపావళి వేడుకలు జరుపుకోవద్దు

మొదటిపేజీ తరువాయి – తమ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం పార్టీ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.కరూర్‌లో జరిగిన దురదృష్టకర సంఘటనలో మనం ఎంతోమందిని కోల్పోయామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈసారి దీపావళి సంబరాలను ఎవరూ జరుపుకోవద్దని పార్టీ అధ్యక్షుడు విజయ్ విజ్ఞప్తి చేసినట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో టీవీకే పేర్కొంది. మృతుల జ్ఞాపకార్థం నివాళులు అర్పించాలని కోరింది. దీపావళి వేళ వేడుకలకు బదులుగా మౌనంగా సంతాపం పాటించాలని సూచించింది.గత నెలలో కరూర్‌లో విజయ్ ప్రసంగించిన సభకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మొదట మద్రాస్ హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. జనసమీకరణ, భద్రతా ఏర్పాట్లలో తీవ్ర లోపాలు ఉన్నాయని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, పారదర్శక విచారణ కోసం కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ పర్యవేక్షణలో ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా, నటుడు విజయ్ తన పార్టీ తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష, విజయ్ రూ. 2 లక్షలు అందజేశారు. కరూర్ విషాదం నుంచి



ఇంకా కోలుకోకముందే దీపావళి రావడంతో, పండుగ వేడుకలను రద్దు చేసుకుని మృతులకు నివాళి అర్పించాలని టీవీకే ఈ నిర్ణయం తీసుకుంది.

# దీపావళి ప్రయాణానికి 'బంద్' అడ్డంకులు




మొదటిపేజీ తరువాయి –

పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాస్తున్నారు. కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేట తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసమే పలువురు ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు. ఎప్పటికీ బస్సులు రాకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల పోరు :**

ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సహా రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల పోరు కొనసాగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చేపట్టిన బంద్‌లో బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్?, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోల్లో ఆర్టీసీ సేవలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు డిపోల పరిధిలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. బస్సు డిపోల ఎదుట బీసీ సంఘాలు, పలు పార్టీల నేతలు నిరసనలు చేపట్టారు. ఆదిలాబాద్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా బీసీ సంఘాలు అడ్డుకున్నాయి. హనుమకొండలో పలు దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేశారు.

**విద్యాసంస్థలు బంద్ :**

బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పరిధిలోని అన్ని డిపోల ముందు 5 గంటల నుంచి జేఏసీ నాయకులు బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. విద్యాసంస్థలు బంద్‌కు మద్దతు తెలుపుతూ ఇప్పటికే సెలవు ప్రకటించాయి. వ్యాపార, వాణిజ్య వర్గాలూ సైతం బంద్ పాటిస్తున్నారు. బంద్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీల శ్రేణులు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగించనున్నాయి. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు మాజీ మంత్రి శ్రీనివాస్?గౌడ్ ధర్నాకు దిగారు. రాజ్యాంగ సవరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జీఓలు చెల్లవని తెలిపారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ దిశగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

# గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి – అమృత్‌సర్ నుంచి సహర్సా వెళుతున్న గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలు (Train No. 12204) అంబాలాకు అర కిలోమీటరు దూరంలో ఉండగా, ఒక బోగీ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని సిబ్బంది, ప్రయాణికులు గమనించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపివేశారు. ప్రయాణికులు భయాందోళనతో కిందికి దిగి పరుగులు తీశారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రయాణికులను సకాలంలో రైలు నుంచి దించివేయడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సిర్హింద్ జీఆర్‌పీ ఎస్‌హెచ్ఓ రతన్ లాల్ తెలిపారు. అయితే, ఈ ప్రమాదంలో మూడు కోచ్‌లు మంటల్లో కాలిపోయినట్లు ఆయన వివరించారు.ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు పంపించారు.

# రెండేళ్లు గడుస్తున్నా అధికారుల పని తీరు మారట్లేదు

మొదటిపేజీ తరువాయి – వేగవంతమవుతాయని తెలిపారు. ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా చురుగ్గా పని చేయాలని వెల్లడించారు.ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని, కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదని ఆదేశించారు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని, ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని వివరించారు.

# అంబర్ పేట ర్యాలీలో కిందపడిన వీహెచ్



మొదటిపేజీ తరువాయి – బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు నేడు బంద్‌కు పిలుపునిచ్చాయి. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో బంద్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎంపీ వి. హనుమంతరావుతో సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ ర్యాలీ సందర్భంగా ఫ్లెక్సీ పట్టుకుని ముందు నడుస్తున్న వి. హనుమంతరావు బ్యానర్ తట్టుకుని ఒక్కసారిగా ముందుకు పడిపోయారు. వెంటనే నాయకులు ఆయనను పైకి లేపి సపర్యలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతమైంది. యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 19-10 - 2025

# దీపావళి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

నందబాల శర్మ



**తెలంగాణ సేన :** దీపావళి పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పురోహితులు నంద బాల శర్మ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో పురోహితులు నంద బాల శర్మ మాట్లాడుతూ అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సోమవారం ఉదయం 3:00 నుండి 6 గంటల వరకు మంగళ హారతులు తీసుకోవాలని, 5 గంటలకు శుభ ముహూర్తం ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో దేవతారాధన నిర్వహించి మంగళహారతులు స్వీకరించి ఆరోజు సాయంత్రం లక్ష్మి పూజలు నిర్వహించుకోవాలని 3 రోజుల జరుపుకునే దీపావళి పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని,ముక్యంగా టపాకాయలు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ,దీపావళి పండుగ జరుపుకోవాలని అన్నారు

# ఆర్జీయూకేటీలో మొక్కలు నాటిన ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్



**తెలంగాణ సేన అక్టోబర్ 18 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :- ఆర్జీయూకేటీ బాసర ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది అయిన సందర్భంగా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపాయి. ఈ తరుణాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉద్యోగులు హరిత సంబరాలు నిర్వహించారు. ఉపకులపతి గోవర్ధన్ చేత మొక్కలు నాటించారు. ఉపకులపతి మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం మన అందరిని, అందరూ సమష్టిగా దీని అభివృద్ధికై పాటుపడాలని, మనిషి దీక్ష దక్షతలతో పని చేస్తే ఎంతటి కష్టతరమైన పని అయినా సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని అందుకు విశ్వవిద్యాలయంలోని ప్రతి ఒక్కరి సహకారం కూడా అవసరమని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల సహకారం ఉంటే మన తెలంగాణలో ఉన్న బాసర ట్రిబుల్ ఐటీ దేశంలో మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ డి ప్రో.ఇ.మురళి దర్శన్ , డీన్స్ డాక్టర్. విటల్, డాక్టర్ మహేష్, పిడి శ్యాంబాబు, డాక్టర్ గజ్జల శ్రీనివాస్, డాక్టర్ రాకేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న శృంగారి పీఠాధిపతి



**తెలంగాణ సేన అక్టోబర్ 18 ( బాసర ) :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రాన్ని విజయ యాత్రలో భాగంగా దక్షిణామ్నాయ శృంగేరీ పీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతీ స్వామివారు సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వామీజీని స్వాగతం పలికారు. ప్రాతఃకాలం జగద్గురువులు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రంలోని శ్రీ సరస్వతి మహాకాళి మహాలక్ష్మి అమ్మవార్ల అంతరాలయంలో వేద మంత్రోచ్చరణల మధ్య అభిషేకం హారతితులలో పాల్గొని అమ్మవార్లను అర్చించి తదుపరి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం భక్తులకు దిశానిర్దేశం చేయడంతో పాటు అనుగ్రహ భాషణం అందించారు. చివరిగా అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ స్వామికి స్వాగతం పలికి ఆశీస్సులు అందుకున్నారు.. అనంతరం ఆలయ పునర్నిర్మాణాన్ని ఎమ్మెల్యే మ్యాప్ ద్వారా స్వామికి వివరించారు.దేశం లో పవిత్ర పుణ్య క్షేత్రం బాసర ను సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీ సూచనలు సలహాలు తమకు ఎంతో అవసరమని స్వామీజీకి తెలియజేశారు. శృంగేరి పీఠాధిపతిగా అమ్మవారి చెంతకు రావడం ఎంతో ఆనందాన్ని చ్చిందన్నారు. వ్యాసమహర్షి తపస్సు చేసిన ప్రాంతం సరస్వతి అమ్మవారు ఇక్కడ సాక్షాత్తు దర్శనం ఇవ్వడం ఇది ఎంతో పుణ్య భూమి అని స్వామీజీ అన్నారు ఈ కార్యక్రమంలో. ఆలయ అధికారి అంజనీదేవి . రెవెన్యూ సిబ్బంది . పోలీస్ సిబ్బంది ఉన్నారు

# బీసీల బందు,ధర్నాకు మద్దతుగా తెలిపిన బిఆర్ఎస్ మండల నాయకులు

## తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:







**తెలంగాణ సేన:** మిడ్జిల్ మండల కేంద్రంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపిన మిడ్జిల్ మండల మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్ లు మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రన్ని దాదాపు 55 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డలను ఓటు బ్యాంకు గానే వాడుకున్నదిఅని అన్నారు గత BRS ప్రభుత్వం లో బీసీ బిడ్డలకు మంత్రి పదవులు, కార్పొరేషన్ పదవులు స్పీకర్, డిప్యుటీ స్పీకర్,మండలి చైర్మెన్, రాజ్యసభ సభ్యులు గా నియమించడంతో పాటు జడ్పీ చైర్మెన్ పదవులు ఇవ్వడం జరిగింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతొ సభ నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాము అని గెలిచిన తర్వాత బీసీ బిడ్డలకు మంత్రి పదవుల్లో కార్పొరేషన్ పదవుల్లో తీవ్రమైన అన్యాయం చేయడం జరిగింది ఇంటింటి సర్వేతో పాటు వేసిన డెడికేషన్ కమిషన్ వేసి రిపోర్ట్ ను పబ్లిక్ డోమైండ్ లో పెట్టకపోవడం,శాసనసభలో బిల్లు పెట్టి తీర్మానం చేసి తుతూ మంత్రంగా కేంద్రానికి పంపించడం జరిగింది. కాని పార్లమెంట్ లో బిల్లు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ కి బీసీ రిజర్వేషన్ లపైన చిత్తశుద్ధి ఉంటే ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ లోబీజేపీ బిల్లు పెట్టేందుకు ఎందుకు వత్తిడి తేవడం లేదుఅని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు అమలు అయిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళలని అన్నారు.ఇవేవి చేయకుండా కేంద్రంపైన నెపం వేసి కూర్చుంటం అనుకుంటే రానున్న రోజుల్లో బీసీ బిడ్డల అగ్రహానికి కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయంఅని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో మిడ్జిల్ మండల మాజీ రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, BRS నియోజకవర్గం నాయకులు మామిడి మాడ భాస్కర్, గంజి కృష్ణ,కడయ్య, అంబచారి, మండల నాయకులు గంజి శేఖర్, మతిన్,ఆచారి,జగన్ గౌడ్,భాస్కర్ చారి, రాఘవేందర్,శ్రీనివాసులు, సుకుమార్,వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు చంద్రశేఖర్,గోపాల్ ముదిరాజ్,దానయ్య నాయకులు బిర్లా నాగయ్య,అంజయ్యయాదవ్,మంగళి నర్సింహా, రాఘవేందర్ గౌడ్,బండారు ప్రశాంత్, కోట్ల శేఖర్,కోట్ల భాస్కర్, బీజేపీమండల అధ్యక్షులు నరేష్ నాయకులు నాయకులు వెంకటయ్య,లాలు ముదిరాజ్, బుచ్చయ్య దళిత నాయకులు బాలయ్య %వీ=ూా% మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, శాలివాహన సంఘం మండల అధ్యక్షులు ఎల్మషట్టి శ్రీనివాసులు, మామిడిమాడ శంకర్, కృష్ణగౌడ్, శ్రీధర్ చారి, భాస్కర్ చారి,అల్లాజీ, శ్రీశైలం,శ్రీనివాసులు,జగదీష్ ముదిరాజ్,వరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో..మాకంత..! ఇది మా హక్కు..

### తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధనే ధ్యేయం..

### బీసీ జేఏసి చైర్మన్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు..





**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలని, బిజెపి ద్వంద్వ వైఖరి వీడాలి అని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,గంధసిరి అంబరీష,కొండం దశరథ, బానోతు రామ్ లాల్, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని వరంగల్-ఖమ్మం 565 జాతీయ రహదారి పై, స్థానిక కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్ గాంధీ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు,అనంతరం రాస్తారోకోను ఉద్దేశించి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాగాని వేణు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో,బిజెపి వ్యవహరిస్తున్న విధానం బీసీలకు అనుకూలంగా లేదని విమర్శించారు,బీజేపీ ప్రభుత్వం బీసీ బందుకు మద్దతు తెలుపుతూ, మరొకవైపు రిజర్వేషన్లను పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా అడ్డుపడుతుందని బిజెపిని సూటిగా ప్రశ్నించారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ద్వంద విధానాన్ని విడనాడాలి, ఆల్రెడీ 3 నెలల క్రితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి బిల్లు పంపింది, గవర్నర్ బిల్లును ఆమోదించలేదు,కేంద్రానికి బిల్లు పంపలేదు,తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన 8 మంది బిజెపి ఎంపీలు మాట్లాడకుండా,బీసీల మీద సావతి తల్లి ప్రేమ వల్లకపోస్తూ, బీసీలను మోసం చేస్తుందని మండిపడ్డారు,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42% బీసీనీ పార్లమెంట్లో ఆమోదింప చేయాలి, లేనిపక్షంలో,తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని బీసీ సంఘాలను,అన్ని రాజకీయ పార్టీల్ని కలుపుకొని, ఒక మహా ఉద్యమం లాగా నడిపి కేంద్ర ప్రభుత్వం బీజేపీ ఆమోదింప చేసే వరకు ఉద్యమం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మరిపెడ మండల అధ్యక్షులు ఉప్పల రమేష్, బీసీ నాయకులు పవన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, గంధసిరి కృష్ణమూర్తి,సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండా గాని మధుసూదన్,బాణాల రాజన్న,బోడపాట్ల రాజశేఖర్, కందాల రమేష్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు రషీద్,బీసీ సంఘం నాయకులు రాంపల్లి అబ్బయ్య, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అక్కినపల్లి సాయికుమార్, గంధసిరి కృష్ణమూర్తి, గుండాగాని సుందర్,గుండాగాని నరేష్, వినయ్, సోమగాని సాయి, గుండగాని రంగనాథ్,ఎండి సాదిక్,సిపిఐ ఎమ్ఎల్ న్యూ డెమోక్రసీ ఎడ్ల మల్లన్న, బిసి నాయకులు తదితరులు ఈ రాస్తారోకో లో పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల మద్దతుగా చిన్న గూడూరు లో ప్రశాంతంగా బంద్

### -రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్‌కు విస్తృత స్పందన
### -రోడ్డెక్కిన బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు
### -"సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమం"
### - కమలాకర్ చిత్తారి సోమన్న
### స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు, వ్యాపార సంస్థలు
### ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగింపు



**మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు తెలంగాణ సేన అక్టోబర్ 18 :** రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మద్దతుగా పిలుపునిచ్చిన బీసీ బంద్ చిన్నగూడూరు మండలంలో విశేష స్పందన పొందింది. ఉదయం నుంచే బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు బంద్ విజయవంతం చేయడానికి రోడ్డెక్కారు. స్థానిక కేంద్రాలు, గ్రామాలలో బీసీ సంఘాల ప్రతినిధులు ర్యాలీలు నిర్వహించి నినాదాలతో మార్మోగించారు. మండల పరిధిలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు, ఆటోలు, చిన్న వ్యాపారాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ప్రజలందరూ బీసీ రిజర్వేషన్ల పెంపును సమర్థిస్తూ ఐకమత్యం చూపించారు. బీసీ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల పెంపు కేవలం ఒక వాగ్దానం కాదు ు ఇది సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమం. బీసీలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి సరైన రాజకీయ, సామాజిక వాటా రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుందని, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పార్టీ తహతహలతో పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. బీసీ సంఘాల ఐక్యతతో ఈ బంద్ ప్రజా ఉద్యమంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శులు పట్ల రవికిరణ్, నాగేష్, చిన్నగుదురు యువజన కాంగ్రెస్ నాయకులు గాడిపెల్లి జివన్, మండల యూత్ అధ్యక్షులు రాజు ముదిరాజ్, సీనియర్ పాత్రికేయులు జంపాల చక్రధర్, మాజీ ఎంపిటిసి కొమరెల్లి, గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్, గౌడ సంఘ నాయకులు సత్యనారాయణ, బర్తపుర రమేష్, గంధసిర వెంకన్న, బాబు, రామన్న, భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న, భారతపురం నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ నాయకులు సందీప్ యాకన్న, దాసరి శ్రీను, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గండి ఉప్పలయ్య, మరసాని శ్రీను, జంపాలా శ్రీనివాస్, బెడద మధు, గంగాధర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# బిసి లకు 42% కల్పించే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

### బిసి జేఏసీ డిమాండ్

### బిసి జేఏసీ పిలుపు మేరకు బంద్ సక్సెస్




**కొత్తగూడ, తెలంగాణసేన :** బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు ఉదయం ఉదృతం చేస్తామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బంధు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొమ్మనబోయిన వేణు యాదవ్, కుసుమ రాజన్ బాబు లతో పాటుగా వివిధ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలుపుతూ మాట్లాడారు. బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంను ఒప్పించడం లేదని ఆరోపించారు. గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయించేలా ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కానీ కాలయాపన చేస్తూ బీసీ బిల్లుకు యోగ్యత లేకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ తీరును ఎండ గట్టారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ పైన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి బిల్లు పాస్ చేయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ను రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ గుంజేడు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోసం వెంకన్న మాజీ ఎక్స్ ఎంపీపీ పూల యాదగిరి మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి అజ్మీరా రజిత రమేష్ నాయక్ అజ్మీర మంగమ్మ రవి నాయక్ తో పాటు కుల సంఘాల అధ్యక్షులు యాదవ సంఘం ననబోతుల లింగన్న మున్నూరు కాపు సంఘం దానం వెంకన్న పడాల నాగేశ్వరరావు విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు రేపాక బ్రహ్మచారి పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు మేర సంఘం అధ్యక్షులు గంగాధర బిక్షపతి జిఎంపిఎస్ కొత్తగూడ అధ్యక్షులు గజ్జిరామన్న నాలి సాంబయ్యతో గంగిరెద్దుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆవుల నేతకాని మహార్ సంగం పశువుల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ నాయకులు కాసర్ల సాంబయ్యా ఎమ్మార్పీఎస్ నాయకులు మిడతపల్లి తో పాటు ప్రజా సంఘాల నాయకులు పాటు అన్ని కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మాజీ సర్పంచులు కులాలకతీతంగా వచ్చి బందులో పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేటలో తెలంగాణ బంద్ విజయవంతం

### బిసి జెఏసి తో కలిసి బంద్ లో పాల్గొన్న బిసి కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, స్వచ్ఛంద సేవా సంస్థలు

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

### ఇది ఆరంభం మాత్రమే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, జెఏసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**తెలంగాణసేన :** వరంగల్ జిల్లా తో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిసి జెఏసి పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ ను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బంద్ ను విజయవంతం చేశారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర బిసి జెఏసి బిసి లు రాష్ట్ర జనాభాలో మేమెంతో మాకంత వాటా ఉండాలనే సంకల్పంతో బిసి హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న అగ్రవర్ణాల కుట్రలను ప్రజా క్షేత్రంలో రాజకీయంగా వచ్చే ఎలక్షన్ లలో ఓటుతో బీసీ ల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దళితరత్న కళ్ళెపెల్లి ప్రణయ్ దీప్, లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్ బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మినారాయణ, కడారి సురేష్ యాదవ్, రామగోని సుధాకర్ గౌడ్, పెండ్యాల యాదగిరి, గాండ్లోజు సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు,చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, గట్ల నాగేశ్వరరావు, ఓర్సు సాంబయ్య, కక్కుర్తి రమేష్ బిసి నాయకులు మచ్చిక రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్...



**వేములవాడ, అక్టోబర్ 18 (తెలంగాణ సేన) :** వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని బర్దిపూర్ (సంగారెడ్డి జిల్లా) కు చెందిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్ గారికి అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

## బంధు లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ, అక్టోబర్ 18 (తెలంగాణ సేన) :** వేములవాడ బస్ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా వేములవాడలో కొనసాగుతున్న బంద్ బైక్ పై వెళ్ళి స్వయంగా పరిశీలిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తెల్లవారుజామున నుండే డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు ఇక్కడ సై అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక నై అంటున్నారని తీవ్రంగా విమర్శించారు. బీసీ బిడ్డల నోటివద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని హెచ్చరించారు అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 ఫలితాల్లో డిఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన కరెండే మహేందర్ ను సన్మానించిన ముధోల్ ఎమ్మెల్యే





**తెలంగాణ సేన అక్టోబర్ 18 ( బాసర (ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :- బాసర మండల కేంద్రంలోని కీర్గుల్ (బి) గ్రామానికి చెందిన SI కరెండే మహేందర్ ఇటీవల విడుదల అయిన గ్రూప్ - 1 ఫలితాల్లో డిఎస్పీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. శనివారం భైంసా పట్టణంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీ నందు కార్యాలయంలో ముథోల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ . డీఎస్పీగా ఎంపికైన కరెండే మహేందర్. శాలువాతో సత్కరించి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నియోజకవర్గంలో డీఎస్పీగా రావడం ఎంతో అదృష్టమని తెలియజేశారు. డీఎస్పీని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్. బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము. తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల మద్దతుగా ముధోల్ లో ప్రశాంతంగా బంద్



**ముధోల్ అక్టోబర్ 18:తెలంగాణ సేన న్యూస్.** తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ ను అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు ముధోల్ మండల కేంద్రంలో బిసి సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, బిసి సంఘంల నాయకులు కలిసి శనివారం బంద్ నిర్వహించారు. పాఠశాలల యాజమాన్యాలు, దుకాణదారులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతుగా వ్యాపార దుకాణాలు మూసి ఉండటంతో రోడ్డులు నిర్మానుషంగా కనిపించాయి. బిసి రిజర్వేషన్ లు అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని నాయకులు పేర్కొన్నారు.

## బీసీ అఖిల పక్ష జేఏసీ కార్యవర్గం ఎన్నిక

### మండల అధ్యక్షులు బోయిడి అనిల్





**ముధోల్:అక్టోబర్ 18:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్ మండల బిసి అఖిలపక్ష జేఏసి కార్యవర్గాన్ని బిసి సంఘం సీనియర్ నాయకుడు రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిసి సంఘం అఖిలపక్షం జేఏసి మండల అధ్యక్షుడుగా బోయిడి అనిల్, (ముధోల్ ), ఉపాధ్యక్షుడుగా సాపేవార్ కిష్టయ్య(గన్నోర), గడ్డం సుభాష్ (ముధోల్ ) ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ ( ఆష్ట),సహాయ కార్యదర్శి రుమెల్ల జీవన్ (ముధోల్ ), సలహాదారుగా రవికిరణ్ గౌడ్ (తరోడ),మైత్రి సాయినాథ్ (ముధోల్ ),దత్తాద్రి (ఎడ్ బిడ్), కిషన్ పటేల్ (ముధోల్ ) లను ఎన్నికైనట్లు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం ఐక్యవేదిక నాయకులు బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, బిడిసి అధ్యక్షుడు విఠల్,వంశీ, తాటివార్ రమేష్, శ్రీనివాస్, జీవన్, నారాయణ, సాయినాథ్, దేవోజీ భుమేష్, పోతన్న యాదవ్, దశరథ్, దత్తాద్రి, సుభాష్, రావుల శ్రీనివాస్, మోహన్ యాదవ్, జిందావార్ వెంకటేష్, గణేష్, బిసి సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన.

### :- ప్రజలతో మమేకమవుతున్న మాగంటి సునీత



**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని 102, 103 మరియు 105 బూత్ నంబర్లలోని మహాత్మా నగర్, నవీన్ నగర్ మరియు నవోదయ నగర్‌లలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గారితో కలిసి గౌరవ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ యస్. రాజేందర్ రెడ్డి గారు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. అదే సేవా సంకల్పాన్ని కొనసాగించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గారిని ఘన విజయం సాధింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## బీసీ జేఏసీ పిలుపు మేరకు, అఖిలపక్షం మద్దతుతో వేములవాడ బంధు విజయవంతం..







**వేములవాడ, అక్టోబర్ 18 (తెలంగాణ సేన) :** బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమల్లో ,బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కక్షకట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోర్టుల ద్వార,కేంద్రంలో అడ్డు పడుతూ,రిజర్వేషన్లు అమలు కాకుండా,స్థానిక ఎన్నికలు జరుగకుండా,అడ్డుపడుతున్నారని,ప్రభుత్వం జీవో 9 తో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్ను,నోటిఫికేషన్ ను జారి చేస్తే రెడ్డి జాగృతి సంఘం నేతలు కోర్టుల ద్వార అడ్డు కోవడాన్ని నిరసిస్తూ,ఈ రోజు బీసీ సంఘాలు జేఏసీ గా ఏర్పడి,అఖిలపక్షం మద్దతుతో బంధుకు ఇచ్చిన పిలుపుకు,పట్టణ వ్యాపారులు,హోటల్ యజమానులు,చిరు వ్యాపారులు,బస్సులు స్వచ్ఛందంగా బంధు పాటించి,బంధును విజయవంతం చేశారు. బంధులో బీసీ నేతలు, జేఏసీ నేతలు,అఖిలపక్షం నేతలు పాల్గొని,పట్టణంలోని బ్రిడ్జి నుండి జాత్రా గ్రౌండ్ మీదుగా,అంబేద్కర్ విగ్రహం నుండి బద్దిపోచమ్మ దేవాలయం మీదుగా,తెలంగాణ చౌక్ వద్ద ధర్నా నిర్వహించి,కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపురం బస్టాండ్ వరకు సైకిల్ మోటార్ ర్యాలి నిర్వహించి,బీసీల ఐక్యత వర్ధిల్లాలని,బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా , శాస్త్రీయంగా అమలు చేయాలని నినాదాలు ఇస్తూ, తిప్పాపురం బస్టాండులో రాస్తారోకో నిర్వహించి బీసీలకు జరుగుచున్న అన్యాయం గురించి పలువురు బీసీ నేతలు ప్రసంగించారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు కావస్తున్నప్పటికి బీసీలకు స్వాతంత్ర్య,రాజ్యాంగ ఫలాలు అందకపోవడంతో ,బీసీలు రాజకీయంగా, ఆర్తికంగా, సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో వెనుకబడిపోతున్నారని,రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల వాటా,కేటాను కేటాయించాలని,ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో బీసీలు 57.6 శాతం ఉన్నారని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని,57.6 శాతమున్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకై అసెంబ్లీలో,శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ,బీసీ వ్యతిరేకులు బీ సీలపై పగతో, కుట్రలతో, కుతంత్రాలతో కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ,కోర్టుల ద్వార రిజర్వేషన్ల అమలుకు,ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఏర్పరచారని,9 శాతం లేని అగ్రకుల పేదలకు 10 రోజుల్లో %జుఔో% రిజర్వేషన్లను10 శాతం కల్పిస్తూ కేంద్రం ఆమోదిస్తే తప్పు లేదా అని,57.6 శాతమున్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని బీసీ నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్ ఎన్. తిర్మల్ గౌడ్,బొజ్జ కనుకయ్య,బత్తుల మహేందర్ యాదవ్,సాగరం వెంకట స్వామి,కూరగాయల కొమురయ్య, ఇప్పపూల అజయ్,రామతీర్థపు రాజు,మారం కుమార్,కొండ కనుకయ్య,పిన్నంశెట్టి హన్మాండ్లు, ఛాకినాల అంజయ్య, కదార్ల రాములు, ఆవునూరి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.దకార్యక్రమాల్లో ఇల్లందుల వెంకటేష్, నిమ్మశెట్టి విజయ్,జోగిని శంకర్ నేదురి బాబు,మల్లారం దేవయ్య,అన్నారపు ఇస్తారి, ఎల్ల దేవరాజు,ఉయ్యాల భూమయ్య, కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,తుం రాజు,ముద్రకోలా హేలపతి, ముద్రకొల నర్సయ్య,ముద్రకొలు గణేష్ లతో పాటుగా సుమారు 100 మంది బీసీ నేతలు పాల్గొన్నారు. నేటి బంధు పిలుపుకు స్పందించి,స్వచ్ఛందంగా బంధు పాటించి విజయవంతం చేసిన వ్యాపారస్తులకు,వాణిజ్య సంస్థలకు, పాఠశాల యాజమాన్యాలకు పలువుకి,బంధులో పాల్గొని సంపూర్ణంగా బంధు విజయవముకై కృషి చేసిన బీసీ నేతలకు బీసీ జేఏసి,అఖిలపక్షం ధన్యవాదాలు తెలిపినారు.

## జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు అమలు చేయాలి!!

### అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు



**నిర్మల్:అక్టోబర్ 18:తెలంగాణ సేన న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసి రిజర్వేషన్స్ 42% అమలుచేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రం లో మీడియాతో మాట్లడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కామారెడ్డి లో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చారని, విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీ రిజర్వేషన్లు 29 శాతం నుండి 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు ,బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రతిపదికన పెంచే ప్రక్రియలో మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. 30 సంవత్సరాల కిందటనే మండల కమిషన్ ఏర్పాటు తర్వాత మండల కమిషన్ అమలు చేయండి లేదా ప్రధానమంత్రి కుర్చీ ఖాళీ చేయండి అని అప్పటి మాజీ ప్రధాని వి.పి.సింగ్ ప్రభుత్వాన్ని నిలదీసి, పోరాటం చేసిన బిఎస్పి పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరాం గారు అని అన్నారు, 1990 సంవత్సరంలోనే బీసీలు పంచాయతీలు ఎన్నికల్లో లేకుంటే, బీసీల సమస్యే దేశ సమస్య అని మాన్యశ్రీ కాన్షిరాం గారు అన్నారని 48 రోజులపాటు మాన్యశ్రీ కాన్షీరాంగారిపోరాట ఫలితంగా వార్డ్ మెంబర్ నుంచి జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండల కమిషన్ ఏర్పాటు ద్వారా బీసీ సమాజానికి విద్యా ఉద్యోగ రంగాల్లో 27 శాతం రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందని అన్నారు,నేటికీ కనీసం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాలలో జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు కావట్లేదని ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని అన్నారు,బీసిలకు నేటివరకు చట్ట సభలలో రిజర్వేషన్ లేకపోవడం దారుణం అని జగన్ మోహన్ అన్నారు.బిఎస్పీ పార్టీ ద్వారానే బహుజనులకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలంతా పార్టీలకు, కులాలకు అతీతంగా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని అన్నారు. ద

ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు అడ్వకేట్ దేవదాస్ రెడ్డి, లక్ష్మీ యాదవ్,డాక్టర్ దుద్యాల రాజేశ్వర్, సయ్యద్ హైదర్ మరియు శ్రీనివాస్, శ్రీవిద్య లు పాల్గొన్నారు.



## అగ్ని మాపక కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**భైంసా:అక్టోబర్ 18:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణంలోని వినాయక్ నగరంలో గల నారాయణ పాఠశాల విద్యార్థులు భైంసా పట్టణంలో సంతోష్ మాత నగర లో గల అగ్ని మాపక కేంద్రాన్ని సందర్శించారు.ఈ అగ్ని మాపక కేంద్రం లో ఉన్న అగ్ని మాపక యంత్రాలు ,అగ్ని ప్రమాదాల నియంత్రణ పరికరాలను గురించి విద్యార్థులకు ఫైర్ ఆఫీసర్ రవి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే అగ్ని ప్రమాదాలు జరినపుడు తీసుకోవలసిన జాగ్రతలు,ప్రమాదాల నియంత్రణ గురించి మరియు అగ్ని ప్రమాదాలు జరినపుడు వెంటనే అప్రమత్తమై 101 టోల్ ఫ్రీ నెంబర్ సాయంతో అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ జి యం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు, ఏ ఓ గజ్జరం , వి పి హరిత ,ఉపాధ్యాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆటో కార్మికులకు ఆర్థిక భరోసా - వరంలా మారిన సిద్ధిపేట ఆటోక్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ

### ఆటోడ్రైవర్లకు వరంలా మారిన సిద్ధిపేట ఆటోక్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ

### - సంఘం ద్వారా కార్మికులకు అండగా నిలుస్తున్న వైనం

### - మాజీ మంత్రి హరీశ్‌రావు చొరవతో ఏర్పాటు



**తెలంగాణ సేనద,, హైదరాబాద్:** ఆటో కార్మికుల జీవనశైలి మార్చేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు తీసుకున్న ప్రత్యేక చొరవ సత్ఫలితాలను అందిస్తోంది. 2019లో 21 మందితో మొదలైన సిద్ధిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆరు సంవత్సరాల్లో ఎంతో పురోగతి సాధించింది. ప్రస్తుతం ఆ సంఘంలో 1,520 సభ్యులు కొనసాగుతున్నారు. సంస్థ ఆవిర్భావం ముందు వరకు పట్టణంలో అత్యధిక శాతం ఆటోవాలాలు ప్రైవేటుగా తీసుకున్న లోన్‌లకు వడ్డీ చెల్లించేందుకు సరిపోయేది. ఆ కష్టాల నుంచి వారిని గట్టెక్కించి సంఘటిత శక్తిగా ముందుకు సాగేలా సొసైటీని ప్రారంభించాలని యోచించిన సొసైటీ అధ్యక్షుడు పాల సాయిరాం హరీశ్‌రావును సంప్రదించారు. పొదుపు చేయడాన్ని ప్రోత్సహిస్తూ : సంస్థ మూలధనానికి బ్యాంకులను ఆశ్రయించగా, చివరికి నిరాశే మిగిలింది. దీంతో హరీశ్‌రావు తన సొంత స్థలాన్ని తనఖా పెట్టి సిద్ధిపేట డీసీసీబీ బ్యాంకులో రూ.45 లక్షల వరకు లోన్‌ను మంజూరు చేయించారు. తద్వారా మూలనిధిని పెద్దమొత్తంలో సమీకరించినట్లయింది. ఇప్పటి వరకు తీసుకున్న రుణంలో రూ.5 లక్షలు బ్యాంకుకు తిరిగి చెల్లించారు. ప్రతి నెలా సభ్యుడు రూ.110 చొప్పున పొదుపు చేస్తున్నారు. రూ.10 సంక్షేమ నిధి, రూ.100 పర్సనల్ అకౌంట్‌లో జమవుతున్నాయి.

**15 కుటుంబాలకు భరోసా :** రెండుసార్లు ఆటో కార్మికులకు యూనిఫాంలు అందించారు. వారి కుటుంబాల్లోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఆడబిడ్డ పెళ్లికి ఆటో లక్ష్మీ పేరిట రూ.5 వేల కట్నంను అందిస్తున్నారు. అలా ఇప్పటి వరకు దాదాపు 86 మందికి అండగా నిలిచారు. ఏటా హరీశ్‌రావు కార్మికులందరికీ తన సొంత డబ్బులతో జీవిత బీమా (ఇన్సూరెన్స్) చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు పలు కారణాలతో చనిపోయిన 14 మందికి రూ.2 లక్షల చొప్పున, ఒకరికి రూ.4 లక్షలు బీమా సొమ్మును అందించారు. కార్మికులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. వారి పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించేందుకు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. 400 మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించారు. స్టీల్ టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లను కూడా పంపిణీ చేశారు.

**ఆటో డ్రైవర్ల ఇబ్బందులు :** రాష్ట్రంలో ఎంతోమంది ఆటోలను నడుపుతూ తమ కుటుంబాలను పోషిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో వాటి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. మరోవైపు ఉచిత బస్సు పథకం ప్రభావం కొంత వరకు ఆటో డ్రైవర్లపై పడింది. మహిళలంతా బస్సులకే వెళ్తుండటంతో తమకు డిమాండ్ తగ్గిపోయిందని కొంతమంది ఆటోడ్రైవర్లు వాపోయిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో పలువురు ద్విచక్ర వాహనాలను కూడా



అధికంగా కొనుగోలు చేస్తుండటంతో ఆటోలు ఎక్కేవారి శాతం తగ్గిందనే చెప్పాలి. దీంతో దీనిని జీవనాధారంగా మలుచుకున్నవారు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆటో నడపడం ద్వారా వచ్చే ఆదాయం అంతంత మాత్రమే ఉండటంతో బతుకు బండిని ఏవిధంగా నడిపించాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్ రేట్లు కూడా పెరుగుతున్నాయి. కనీస టికెట్లు లేకుండా వాహనాన్ని నడిపితే తమకు గిట్టుబాటు కావట్లేదని వారు వాపోతున్నారు. అలాంటి వారికి ఈ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీలు అనేవి చాలా ఉపయోగపడతాయనడంలో సందేహం లేదు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 19 - 10 - 2025

## పండుగవేళ బంద్ తో ప్రయాణికులకు ఇక్కట్లు

**క్యాబ్ డ్రైవర్ల నిలువుదోపిడి**

**దొరికిందే ఛాన్సని దండుకుంటున్న క్యాబ్‌లు**

**ఉప్పల్ నుంచి హనుమకొండకు రూ.700 వసూలు**

**డిపోలకే పరిమితమైన బస్సులు**

**బస్టాండ్లలో జనం పడిగాపులు**

**పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికి తప్పని ఇక్కట్లు**



తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు రోడ్డెక్కాయి. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టాయి. దీంతో ప్రజా రవాణా స్తంభించింది. బస్సులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. మరికొన్ని బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. జేబీఎస్, ఎంజీబీఎస్ బస్టాండ్లు బస్సుల్లేక బోసిపోయాయి. ఇప్పుడో, ఇంకాసేపటికో బస్సులు రాకపోతాయా అని ఎదురుచూస్తున్న జనం మాత్రం భారీగా ఉన్నారు. ఉప్పల్ డిపో నుంచి బస్సులు బయటకు రాకపోవడంతో బస్టాండ్ లో క్యాబ్ లు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నాయి. బస్సులు నడవకపోవడంతో క్యాబ్ డ్రైవర్లు చార్జీలు అడ్డగోలుగా పెంచేశారు. సాధారణ రోజుల్లో ఉప్పల్ నుంచి హనుమకొండకు రూ.300 తీసుకునే క్యాబ్ డ్రైవర్లు.. ఇప్పుడు మాత్రం రూ.700 వసూలు చేస్తున్నారు. దీంతో దీపావళి పండుగకు సొంతూరు వెళ్లే ప్రయాణికులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. మరోవైపు, జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సోమవారం దీపావళి పండుగ నేపథ్యంలో వారాంతపు సెలవులు కూడా కలిసి వచ్చాయని ఊరు వెళ్లేందుకు బస్టాండ్ కు చేరుకున్న జనం బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. బంద్ పై ముందస్తు సమాచారం లేక బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వయోవృద్ధులు, మహిళలతో గంటల తరబడి ఎదురుచూస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు.

## టీడీపీలో నేను పిల్లర్.. చంద్రబాబు దూకమంటే దూకుతా

**పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ**

**మంత్రి నారాయణ వ్యాఖ్యలతో టీడీపీలో దుమారం**

**సోషల్ మీడియాలో తన మాటలను కట్ పేస్ట్ చేశారన్న నారాయణ**

**ఇది వైసీపీ పేటీఎం బ్యాచ్ చేస్తున్న అసత్య ప్రచారమన్న వర్మ**



తెలుగుదేశం పార్టీలో ఇటీవల చెలరేగిన ఓ వివాదానికి తెరపడింది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్‌లో చేసినట్లుగా ప్రచారమైన వ్యాఖ్యలు సృష్టించిన కలకలంపై ఇరువురు నేతలు స్పష్టత ఇచ్చారు. విశాఖపట్నంలో మంత్రి నారాయణతో వర్మ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇదంతా వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న కుట్రేనని వారు తేల్చిచెప్పారు. టెలికాన్ఫరెన్స్‌లో తాను మాట్లాడిన మాటలను కొన్నింటిని కత్తిరించి (కట్ పేస్ట్ చేసి), దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ ఆరోపించారు. 'వర్మను జీరో చేశాం' అంటూ తాను వ్యాఖ్యానించినట్లుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని కొట్టిపారేశారు. ఈ వివాదంపై స్పందించిన వర్మ, తన విధేయతను మరోసారి చాటుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు సర్వస్వమని, ఆయన 'ఆగమంటే ఆగుతాను, దూకమంటే దూకుతాను' అని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీకి ఒక పిల్లర్ లాంటి వాడినని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మొత్తం వివాదం వెనుక 'పేటీఎం బ్యాచ్' ఉందని, వారు చేసే అసత్య ప్రచారాలను తాను అస్సలు పట్టించుకోనని వర్మ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య మంత్రి నారాయణ ఒక వారధిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. కూటమి మధ్య విభేదాలు సృష్టించడం ఎవరి వల్లా కాదని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

**కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా ఉంటామని ప్రకటన**

**హైదరాబాద్ మక్దూం భవన్‌లో టీపీసీసీ చీఫ్, సీపీఐ ముఖ్య నేతల భేటీ**

**బీజేపీ ప్రమాదకర శక్తిగా మారిందన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి దాని మిత్రపక్షమైన సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన విజ్ఞప్తికి సీపీఐ నేతలు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్‌లో ఇరు పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు కె.నారాయణ, చాడ వెంకట్ రెడ్డి తదితర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు, బీసీ బంద్ నిర్వహణ అంశాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "మిత్రపక్షాల ఐక్యతే మా బలం. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీపీఐ మద్దతుగా నిలుస్తోంది. ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో తమ పొత్తు 2023 నుంచి కొనసాగుతోందని గుర్తుచేశారు. "మహేశ్ కుమార్ గౌడ్ మా మద్దతు కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూనే, అవసరమైనప్పుడు నిర్మాణాత్మక సూచనలు ఇస్తున్నాం" అని తెలిపారు. బీజేపీ దేశానికి ప్రమాదకర శక్తిగా మారిందని, బీఆర్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా మారే ప్రమాదం కనిపిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వంతో ఏపీ విద్యుత్ ఉద్యోగుల చర్చలు సఫలం

**ఏపీ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె విరమణ**

**ఉద్యోగ సంఘాల నేతలతో యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు సుదీర్ఘ చర్చలు**

**పలు ప్రధాన డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం**

**శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల వరకూ సాగిన చర్చలు**

**సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు అంగీకరించిన యాజమాన్యం**




ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రతిపాదనను చివరి నిమిషంలో వెనక్కి తీసుకున్నారు. విద్యుత్ యాజమాన్యం, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలు ఫలప్రదమయ్యాయి. గురువారం అర్ధరాత్రి వరకు సాగిన చర్చల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. గత మంగళవారం ప్రారంభమైన చర్చలు అసంపూర్తిగా నిలిచినా, శుక్రవారం మధ్యాహ్నం 3.15 గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమక్షంలో మళ్లీ ప్రారంభమయ్యాయి. పలు దఫాలుగా సాగిన చర్చల అనంతరం, సీఎం పిలుపు రావడంతో విజయానంద్ వెళ్ళి యాజమాన్యం తరఫున అంగీకరించగల డిమాండ్లపై స్పష్టత నిచ్చారు. ఆ తర్వాత జెన్‌కో ఎండీ నాగలక్ష్మి, జేఎండీ ప్రవీణ్‌చంద్ నేతృత్వంలో చర్చలు కొనసాగాయి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే అంశంపై యాజమాన్యం అంగీకరించకపోయినా ఇతర పలు డిమాండ్లపై అంగీకారం రావడంతో సమ్మె విరమణకు ఉద్యోగ సంఘాలు ముందుకొచ్చాయి. చర్చలు అర్ధరాత్రి 2 గంటల వరకు జరిగాయి.

**యాజమాన్యం అంగీకరించిన ప్రధాన డిమాండ్లు:**

కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య సేవలు, బీమా సదుపాయాల కల్పన
పదవీవిరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాల అందజేత
ప్రమాదానికి గురైన ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు
10 సంవత్సరాలు సేవలందించిన వారికి కేడర్ ఆధారంగా వెయిటేజ్ ప్రయోజనాలు
2022 పీఆర్సీ ప్రకారం కాంట్రాక్టు సిబ్బందికి పెరిగిన వేతనాల చెల్లింపు
కిందిస్థాయి ఖాళీలు డిప్లమో హోల్డర్లతో భర్తీ
గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు జేఎల్ఎం గ్రేడ్%-%2గా పదోన్నతి
కారుణ్య నియామకాల వయోపరిమితిలో ఒకసారి మాత్రమే సడలింపు

కాగా, ఉద్యోగ సంఘాలు సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు యాజమాన్యం అంగీకారం తెలిపింది.

**అంగీకరించని ప్రధాన డిమాండ్లు:**

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా చేయడం
కాంట్రాక్టు ఉద్యోగులకు ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా జీతాలు చెల్లించడం
1999 - 2004 మధ్య నియమిత సిబ్బందిని జీపీఎఫ్ పరిధిలోకి తేవడం - దీనిపై కమిటీ ఏర్పాటు, తరువాత నిర్ణయం
మినిట్స్‌పై వివాదం - మార్పుల అనంతరం ఒప్పందం

చర్చల తర్వాత యాజమాన్యం తయారుచేసిన మినిట్స్ డ్రాఫ్ట్‌పై జేఏసీ నేతలు అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన హామీలు రికార్డులో మరోలా పేర్కొన్నారంటూ ఆక్షేపించారు. పలు సార్లు సవరణల అనంతరం తుది ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

## బీసీ బంద్.. ఆటోలో వచ్చి రోడ్డుపై బైఠాయించిన కవిత

**బీసీ బంద్‌కు మద్దతుగా కవిత మానవహారం**

**ఆటోలో వచ్చి ఖైరతాబాద్ చౌరస్తాలో ధర్నా**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని డిమాండ్**




బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్‌లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత... కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నామని చెబుతూ అవే పార్టీలు బంద్‌లో పాల్గొనడం "హంతకులే నివాళులు అర్పించినట్లు" ఉందని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీ బంద్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన మానవహారంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కవిత తన జాగృతి కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆటోలో రావడం గమనార్హం. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత, రాష్ట్రంలోని బీసీలు తమకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని ఎప్పటినుంచో కోరుతున్నారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్, బీజేపీలు బీసీ బిడ్డలను మోసం చేస్తూనే ఉన్నాయని ఆమె ఆరోపించారు. ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అవసరమైతే, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మరో బీసీ ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆమె స్పష్టం చేశారు. తమిళనాడులో బీసీ రిజర్వేషన్ల కోసం పదేళ్ల పాటు ఎన్నికలు జరగలేదన్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఐదు నెలలు ఎన్నికలు ఆలస్యమైనా నష్టం లేదని, బీసీలకు న్యాయం జరగడమే ముఖ్యమని కవిత పేర్కొన్నారు. ప్రజాస్వామ్యవాదులందరూ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.

## పీబీ లింక్ ప్రాజెక్టు వాస్తవ స్థితి ఏమిటి?



పోలవరం బనకచర్ల (పీబీ) లింక్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత వాస్తవ స్థితి ఏమిటనేది వారంలోగా చెప్పాలని ఏపీ సర్కారును గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరులశాఖ ఈఎన్సీకి బోర్డు చైర్మన్ శుక్రవారం లేఖ రాశారు. వారంలోగా వివరాలు అందజేయండిఏపీ సర్కారుకు జీఆర్ఎంబీ లేఖ పోలవరం బనకచర్ల (పీబీ) లింక్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత వాస్తవ స్థితి ఏమిటనేది వారంలోగా చెప్పాలని ఏపీ సర్కారును గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరులశాఖ ఈఎన్సీకి బోర్డు చైర్మన్ శుక్రవారం లేఖ రాశారు. ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాల మళ్లింపు కోసం రూ. 81వేల అంచనా వ్యయంతో ఏపీ సర్కారు పీబీ లింక్ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే అనేక అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వాటన్నింటినీ బేఖాతర్ చేస్తూ ప్రాజెక్టుకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం కన్సల్టెన్సీల ఎంపికకు రూ.9.2 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ ఇటీవల టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ తెలంగాణ ఈఎన్సీ అమ్జద్‌హుస్సేన్ గోదావరి రివర్‌బోర్డుకు ఫిర్యాదు చేశారు. టెండర్లపై ముందుకు వెళ్లకుండా ఏపీని నిలువరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జీఆర్ఎంబీ తాజాగా స్పందించింది. కేసీ కెనాల్ నుంచి హెచ్ఎల్‌సీకి జలాల మళ్లింపుఏపీకి అనుమతిచ్చిన తుంగభద్ర బోర్డు కేసీ (కర్నూలు కడప) కెనాల్ నుంచి ఒక టీఎంసీ జలాలను తుంగభద్ర డ్యామ్ రైట్ బ్రాంచ్ హైలెవల్ కెనాల్ (హెచ్ఎల్‌సీ)కి మళ్లించుకునేందుకు ఏపీకి అనుమతిస్తున్నట్టు తుంగభద్ర బోర్డు వెల్లడించింది. ఈ మేరకు బోర్డు సెక్రటరీ ఓఆర్కే రెడ్డి ఏపీతోపాటు, సభ్య రాష్ట్రాలకు లేఖరాశారు. ఒక టీఎంసీ జలాలను కేసీ కెనాల్ నుంచి హెచ్ఎల్‌సీకి మళ్లించుకుని వినియోగించుకునేందుకు అనుమతివ్వాలని ఏపీ ఇటీవల బోర్డుకు లేఖ రాసింది. దీనిపై బోర్డు తాజాగా స్పందించింది.

## ఎంపీ మిథున్ రెడ్డికి బిగ్ రిలీఫ్.. అమెరికా పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్



ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యూయార్క్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎంపీ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు.. న్యూయార్క్ వెళ్లేందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి సదస్సులో పాల్గొనే నిమిత్తం అక్టోబర్ 23 నుంచి నవంబర్ 4 వరకు షరతులతో కూడిన అనుమతులను ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. దీనికోసం రూ.50 వేల విలువ చేసే రెండు జమీన్లను కోర్టులో సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. న్యూయార్క్ పర్యటన వివరాలను కోర్టు సమర్పించాలని సూచించింది. ఈ మేరకు సిట్ అధికారులు గతంలో జారీ చేసిన లుక్ అవుట్ నోటీసులు రద్దు చేయాలని ఆదేశించింది. అలాగే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే పాస్‌పోర్టును సిట్ అధికారులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరల పెంపుదల.. క్లారిటీ ఇచ్చిన టీటీడీ



శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టీటీడీ చైర్మ౧ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతిష్టను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు వార్తలను ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. ఇలాంటి వార్తలు పూర్తి అవాస్తమని, ఆధారాలు లేని వార్తలని ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫీజు పెంపు.. ఫిబ్రవరి చివరి వారం నుంచి వార్షిక పరీక్షలు



ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు పెంపునకు రంగం సిద్ధమైంది. రూ. 100 పెంచాలని అధికారులు సర్కారుకు ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనలకు సర్కారు ఆమోదిస్తే ఫీజులు పెరుగుతాయి. ప్రస్తుతం హ్యుమానిటీస్ కోర్సులకు రూ. 520, సైన్స్ కోర్సులకు రూ. 750 పరీక్ష ఫీజుగా తీసుకుంటున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు పెంపునకు రంగం సిద్ధమైంది. రూ. 100 పెంచాలని అధికారులు సర్కారుకు ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనలకు సర్కారు ఆమోదిస్తే ఫీజులు పెరుగుతాయి. ప్రస్తుతం హ్యుమానిటీస్ కోర్సులకు రూ. 520, సైన్స్ కోర్సులకు రూ. 750 పరీక్ష ఫీజుగా తీసుకుంటున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలను 2026 ఫిబ్రవరి చివరివారంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి పరీక్షలు నిర్వహించాలని ఇంటర్‌బోర్డు యోచిస్తున్నది. రెండు రకాల షెడ్యూల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించింది. ప్రభుత్వం ఆమోదం తెలుపగానే అధికారులు షెడ్యూల్ విడుదల చేస్తారు. ఫస్టియర్, సెకండియర్ కలిపి 9లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

# ప్రపంచంలోనే 5 సంపన్న నగరాలు ఇవే.. అన్ని సౌకర్యాలకు అనువైనవి..






ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా.. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

1 / 5

టోక్యో, జపాన్: టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది. టోక్యో, టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

2 / 5

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా, సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

3 / 5

లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్



ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు. లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

4 / 5

సింగపూర్: సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు. సింగపూర్ సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ,

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా..

# అయితే పెద్ద తప్పు చేసినట్లే.. లభాలు తెలిస్తే..






మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి.మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా?

# కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

## కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

**లోతైన శ్వాస తీసుకోవాలి**

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

**చల్లటి నీరు తాగాలి**

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..**

**ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**



**మౌనంగా ఉండాలి**

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.

**అక్కడి నుంచి వెళ్లిపోవాలి**

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

**మొబైల్ చూడండి**

మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

**ఇష్టమైన సంగీతాన్ని వినాలి**

కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

# ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవీక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హాల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

# ఆయుర్వేద అమృతం తిప్పతీగ..!




## ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..

గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగా అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

# రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

## మేఘా చేతికి కువైట్ ప్రాజెక్టు



మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో అంతర్జాతీయ ప్రాజెక్టును చేజిక్కించుకున్నది. కువైట్ ఆయిల్ కంపెనీ(కేవోసీ) నుంచి 225.5 మిలియన్ల డాలర్ల విలువైన ప్రాజెక్టును పొందింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరో అంతర్జాతీయ ప్రాజెక్టును చేజిక్కించుకున్నది. కువైట్ ఆయిల్ కంపెనీ(కేవోసీ) నుంచి 225.5 మిలియన్ల డాలర్ల విలువైన ప్రాజెక్టును పొందింది. కేవోసీ బూస్టర్ స్టేషన్ బీఎస్ 171 సమీపంలో ఈ ప్లాంట్‌ను 790 రోజుల్లో నిర్మించాల్సివుంటుందని మేఘా డైరెక్టర్ పీ దొరయ్య చెప్పారు. పశ్చిమ కువైట్‌లోని ఈ వ్యూహాత్మక గ్యాస్ స్వీటెనింగ్ ఫెసిలిటీ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడం గర్వకారణంగా ఉన్నదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సల్ఫర్ రికవరీ యూనిట్‌ను రెండు ప్రాసెసింగ్ ట్రైన్లతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మేఘా నిర్మించనున్నది. ఈ ట్రైన్ ఒక్కొక్కటి రోజుకు 100 టన్నుల సామర్థ్యంతో పనిచేయనున్నది.

## రిలయన్స్‌కు ఇన్వెంటరీ సెగ




చమురు నుంచి టెలికాం వరకు సేవలు అందిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను రూ.18,165 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్యూ2లో రూ.18,165 కోట్లకు పరిమితమైన లాభం చమురు నుంచి టెలికాం వరకు సేవలు అందిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను రూ.18,165 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.16,653 కోట్ల లాభంతో పోలిస్తే 9.6 శాతం వృద్ధిని కనబరుచగా, తొలి త్రైమాసికంలో వచ్చిన రూ.26,994 కోట్ల లాభంతో పోలిస్తే 33 శాతం తగ్గింది. ఇన్వెంటరీ నష్టాలు రెండింతలు కావడం వల్లనే మొత్తం లాభాలపై ప్రతికూల ప్రభావం చూపిందని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.35 లక్షల కోట్ల నుంచి రూ.2.59 లక్షల కోట్లకు ఎగబాకింది.అంచనాలుమించిన జియోదేశంలో అతిపెద్ద టెలికాం సంస్థ జియో ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూలై-సెప్టెంబర్ మధ్యకాలానికిగాను సంస్థ రూ.7,379 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 12.8 శాతం వృద్ధిని కనబరిచింది. సరాసరిగా ఒక్కో యూజర్‌పై వచ్చే ఆదాయం పెరగడంతోపాటు ఫిక్స్‌డ్ వైర్‌లెస్ సర్వీసులు విస్తరించడం కూడా కలిసొచ్చింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14.6 శాతం ఎగబాకి రూ.36,332 కోట్లకు చేరుకున్నది. సరాసరిగా ఒక్కో కస్టమర్‌పై వచ్చే ఆదాయం రూ.195.1 నుంచి రూ.211.4కి చేరుకున్నది.

## తోషిబా హైదరాబాద్ ప్లాంట్ విస్తరణ

### జపాన్, ఇండియా ప్లాంట్ల సామర్థ్యం రెట్టింపు




జపాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ పరికరాల దిగ్గజం తోషిబా భారీ పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జపాన్‌తోపాటు భారత్‌లో ఉన్న ప్లాంట్ల సామర్థ్యాన్ని రెట్టింపు పెంచుకోవడానికి 55 బిలియన్ల యెన్(రూ.3,232 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్టు శుక్రవారం ప్రకటించింది. జపాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ పరికరాల దిగ్గజం తోషిబా భారీ పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జపాన్‌తోపాటు భారత్‌లో ఉన్న ప్లాంట్ల సామర్థ్యాన్ని రెట్టింపు పెంచుకోవడానికి 55 బిలియన్ల యెన్(రూ.3,232 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్టు శుక్రవారం ప్రకటించింది. ఈ భారీ పెట్టుబడులను తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ కార్పొరేషన్(తోషిబా) ప్రకటించింది. దేశవ్యాప్తంగా హైదరాబాద్‌లో మాత్రమే సంస్థకు ప్లాంట్ ఉన్నది. ఈ నిధులతో పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్(టీఅండ్‌డీ) పరికరాల బిజినెస్‌ను మరింత విస్తరించనున్నది. అంతర్జాతీయంగా విద్యుత్ విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఈ భారీ పెట్టుబడులు పెడుతున్నట్టు కంపెనీ వర్గాలు ప్రకటించాయి. దీంతో 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి జపాన్‌తోపాటు భారత్‌లో ఉన్న ప్లాంట్ల సామర్థ్యం రెండింతలు పెంచుకోనున్నది. జూలై 2024 నుంచి 2026 మధ్యకాలంలో 20 బిలియన్ల యెన్‌లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గతంలో సంస్థ ప్రకటించగా..దీనికి అదనంగా మరో 35 బిలియన్ల యెన్‌లు కూడా ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రకటించింది. రెన్యూవబుల్ ఎనర్జీ, నూతన డాటా సెంటర్ల నిర్మాణాలు వేగంగా జరుగుతుండటంతో భారత్‌లో విద్యుత్‌కు డిమాండ్ భారీగా పెరుగుతున్నదన్నారు.

## దీపావళికి ముందు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు దీపావళికి ముందు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, చమురు స్టాక్స్‌తో పాటు విదేశీ పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో వరుసగా మూడోరోజు మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,331.78 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లు దీపావళికి ముందు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, చమురు స్టాక్స్‌తో పాటు విదేశీ పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో వరుసగా మూడోరోజు మార్కెట్లు , హిందుస్తాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ పెరగ్గా.. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 2 శాతం పెరిగింది. మీడియా, ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 0.5-1శాతం తగ్గాయి. ఆటో, బ్యాంక్, హెల్త్‌కేర్, ఎఫ్‌ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.5 నుంచి ఒకశాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి సానుకూలంగా ముగియగా.. జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్‌ఎస్‌ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ నష్టాల్లో ముగిశాయి.

# మెరిసిన బ్యాంకింగ్, చమురు షేర్లు

### వరుసగా మూడోరోజూ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 485, నిఫ్టీ 125 పాయింట్లు అప్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం సూచీలు ఒడిదొడుకులకు లోనైనప్పటికీ మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో నిలబడ్డాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 484.53 పాయింట్లు లేదా 0.58 శాతం ఎగబాకి 83,952.19 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం సూచీలు ఒడిదొడుకులకు లోనైనప్పటికీ మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో నిలబడ్డాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 484.53 పాయింట్లు లేదా 0.58 శాతం ఎగబాకి 83,952.19 వద్ద ముగిసింది. జూన్ 27 నుంచి ఈ స్థాయిని సూచీ తాకడం ఇదే తొలిసారి. నిజానికి ఇంట్రా-డేలో 704.58 పాయింట్లు పుంజుకొని 84 వేల మార్కుకు ఎగువన 84,172.24 వద్దకు వెళ్లింది. అయితే అమ్మకాల ఒత్తిడితో ఎంతో సమయం ఈ ఉత్సాహం కొనసాగలేకపోయింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ సైతం 124.55 పాయింట్లు లేదా 0.49 శాతం ఎగసి 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 25,709.85 వద్ద నిలిచింది. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్ అత్యధికంగా 4.18 శాతం పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యునీలివర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మెప్పించాయి. రంగాలవారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్‌ఎంసీజీ, ఆటో, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, టెలికం, ఆర్థిక సేవలు, చమురు షేర్లు ఆకట్టుకున్నాయి. అయితే బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.49 శాతం,మిడ్‌క్యాప్‌సూచీ 0.43 శాతం పడిపోయాయి. ఇదిలావుంటే ఈ వారంమొత్తంగా సెన్సెక్స్ 1,451.37 పాయింట్లు లేదా 1.75 శాతం, నిఫ్టీ 424.5 పాయింట్లు లేదా 1.67 శాతంలాభపడ్డాయి.దేశీయ మదుపరుల హవాఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్‌ఐఐ) పెట్టుబడుల జోష్‌తోఉన్నారు.గురువారం రూ.9 97.29 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. అయితే దేశీయ సంస్థాగత మదుపరులు (డీఐఐ)రూ.4,076.20కోట్ల పెట్టుబడుల్ని పెట్టారు. గతకొంత కాలం నుంచివిదేశీ మదుపరులు భారతీయ మార్కెట్లపట్ల నిరాసక్తిని ప్రదర్శిస్తున్నా.. దేశీయ మదుపరులు మాత్రం విశ్వాసాన్ని చూపుతున్నారు. ఇదిలావుంటే జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. దక్షిణ కొరియా సూచీ లాభపడింది.మిడ్‌వెస్ట్ ఐపీవోకి 88 రెట్ల బిడ్డింగ్‌రాష్ట్రానికి చెందిన ప్రముఖ గ్రానైట్ గనుల నిర్వహణ సంస్థ మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్లకు 88 రెట్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. రూ.451 కోట్ల నిధుల సేకరణ కోసం 31,17,460 షేర్లను విక్రయానికి పెట్టగా, వీటికి 27,39,83,178 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. నికరంగా 87.89 రెట్ల అధికంగా బిడ్డింగ్ నమోదైందని ఎన్‌ఎస్‌ఈ డాటా వెల్లడించింది. ఇప్పటికే నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ 168.07 బయ్యర్లు(క్యూఐబీ) 139.87 రెట్లు, రిటైల్ ఇండివిజ్వల్ ఇన్వెస్టర్లు 24.26 రెట్లు బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. షేరు ధరల శ్రేణిని రూ.1,014-1,065 మధ్యలో నిర్ణయించింది. ఈ ఐపీవోల భాగంగా తాజా షేర్లను విక్రయించడం ద్వారా రూ.250 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో మరో రూ.201 కోట్లు సమీకరించినట్టు అయింది. సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌ల్లో 16 గ్రానైట్ గనులు ఉన్నాయి.

# ఔన్స్ 4,500 డాలర్లకు.. గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్ ధరలపై అంచనాలు!



ఒంగారం ధరలు ప్రస్తుతం ఏ స్థాయిలో పరుగులు పెడుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు కొనుగోలుదారులు, ఇటు మదుపరుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తుండటంతో దేశ, విదేశీ మార్కెట్లలో రోజూ ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదవుతున్నది చూస్తూనే ఉన్నాం. ఆసియా దేశాల్లో డిమాండ్‌తో పైపైకి బంగారం ధరల ప్రస్తుతం ఏ స్థాయిలో పరుగులు పెడుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు కొనుగోలుదారులు, ఇటు మదుపరుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వస్తుండటంతో దేశ, విదేశీ మార్కెట్లలో రోజూ ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదవుతున్నది చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే ఈ గోల్డ్ రష్ ఇకముందూ ఉంటుందని, దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో త్వరలోనే ఔన్స్ పసిడి విలువ ఏకంగా 4,500 డాలర్లు పలకవచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. ఇదే జరిగితే భారతీయ విపణిలో పుత్తడి కోవడం ఖాయమన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి.ఇదీ సంగ ॅతి..ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలసెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలనువేగంగాపెంచుకునే పనిలో పడ్డాయి. అలాగే భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు, ఆసియా దేశాలనుంచి పెద్ద ఎత్తున కనిపిస్తున్న డిమాండ్ కూడా పసిడి ధరలను ఎగదోస్తున్నాయనిమోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ విడుదల చేసిన ఓ నివేదిక చెప్తున్నది. ఈ క్రమంలోనే ఔన్స్ గోల్డ్ వాల్యూ గ్లోబల్ మార్కెట్‌లో 4,500 డాలర్లకు చేరవచ్చని అంటున్నది. ప్రస్తుతం 4,304 డాలర్ల సమీపంలో కదలాడుతున్నది. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు, వివిధ దేశాల స్టాక్-కరెన్సీ మార్కెట్లలో ఒడిదొడుకులు కూడా గోల్డ్ రన్‌కు దారితీస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించాలని ట్రంప్ సర్కారు విపరీతంగా ఒత్తిడి చేస్తున్నది. ఈ ఒత్తిళ్లకు ఫెడ్ రిజర్వ్ తలొగ్గే పరిస్థితులు నెలకొంటుండగా.. వడ్డీరేట్లు తగ్గినకొద్దీ బాండ్ మార్కెట్ కళావిహీనంగా మారనున్నది. వడ్డీరేట్లు తగ్గి బాండ్ల పెట్టుబడులపై ఆశించిన స్థాయిలో రాబడులు లేకపోతే మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం బంగారం వైపునకే వెళ్తారు. ఇప్పటికే ఈ ప్రక్రియ మొదలైంది కూడా. అందుకే అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇక చైనా, భారత్ తదితర ఆసియా దేశాల నుంచి డిమాండ్ ఎప్పుడూ ఉండనే ఉంటుంది. ఇవన్నీ కూడా ఆల్‌టైమ్ హై రికార్డుల్ని గోల్డ్ చేత కొట్టించేస్తున్నాయని మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల మాట.75 డాలర్లకు వెండి ధర?ఈ ఏడాది బంగారం ధరలతోపాటు వెండి రేట్లూ విజృంభిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఔన్స్ సిల్వర్ రేటు 75 డాలర్లను తాకవచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం 55 డాలర్ల దరిదాపుల్లో ఉండగా.. త్వరలోనే మరో 20 డాలర్లు ఎగబాకవచ్చని అంటున్నది. సాధారణ కొనుగోలుదారులతోపాటు ఇన్వెస్టర్లు, ఇండస్ట్రీ వర్గాల నుంచి కూడా వెండికి డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణంగా ఎక్స్‌పర్ట్స్ పేర్కొంటున్నారు. అలాగే రిజర్వ్ బ్యాంకులు గోల్డ్‌తోపాటు వెండి నిల్వలపట్ల ఆసక్తి కనబరుస్తుండటం మార్కెట్‌లో సమీకరణాలనుఒక్కసారిగామార్చేసింది.తులంరూ.1,34 ,800ఆద ॆశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. శుక్రవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు 10 గ్రాములు రూ.3,200 పుంజుకున్నది. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో తులం రూ.1,34,800 పలికింది. శనివారం ధనత్రయోదశి దృష్ట్యా జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ ధర రూ.3,300 ఎగసి రూ.1,32,770గా నమోదైంది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రేటు రూ.3,050 ఎగబాకి రూ.1,21,700గా ఉన్నది. అయితే వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీలో కిలో ఈ ఒక్కరోజే రూ.7,000 క్షీణించి రూ.1,77,000కు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 4,303.73 డాలర్లు, సిల్వర్ 54.48 డాలర్లుగా ఉన్నాయి.

# వాహన మార్కెట్‌కు కొత్త ఊపు..! దీపావళి సీజన్‌లో భారీగా పెరగనున్న కొనుగోళ్లు..!




యావత్ దేశం దీపావళి పండుగకు సిద్ధమైంది. ఈ క్రమంలో వాహన మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. పండుగ సీజన్‌లో పెద్ద సంఖ్యలో జనం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రాంట్ థార్న్‌న్ ఇండియా నిర్వహించిన ఓ సర్వే నిర్వహించింది. యావత్ దేశం దీపావళి పండుగకు సిద్ధమైంది. ఈ క్రమంలో వాహన మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. పండుగ సీజన్‌లో పెద్ద సంఖ్యలో జనం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రాంట్ థార్న్‌న్ ఇండియా నిర్వహించిన ఓ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా 2800 మంది అభిప్రాయాలు సేకరించింది. సర్వే ప్రకారం.. మారుతున్న జీవనశైలి, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, జీఎస్టీ 2.0 వంటి ప్రభుత్వ సంస్కరణలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయని సర్వే పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 41శాతం మంది రాబోయే మూడునాలుగు నెలల్లో కొత్తగా కారును కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లుగా చెప్పారు.72శాతం మంది జీఎస్టీలో మార్పుల నేపథ్యంలో కార్ల కొనుగోలును వాయిదా వేసినట్లు చెప్పారు. గ్రాంట్ థోర్న్‌న్ విశ్లేషకుడు సాకేత్ మెహ్రా మాట్లాడుతూ.. ఈ పండగు సీజన్‌లో అమ్మకాలకు అవకాశం మాత్రమే కాదని.. వినియోగదారుల ప్రవర్తనలో మార్పులను ప్రతిబింబిస్తుందన్నారు. వాహనాల కొనుగోలుదారులు భద్రతతో పాటు ప్రీమియం ఫీచర్స్ కోసం అదనంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వాహనాల ధరలు తగ్గాయని, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు ప్రజలు కార్లను కొనుగోలు చేసే విధానాన్ని పూర్తిగా మార్చివేశాయన్నారు. 38 శాతం మంది వినియోగదారులు హైబ్రిడ్ కార్లను ఇష్టపడుతున్నారని, పెట్రోల్ కార్లు 30 శాతం మంది, ఎలక్ట్రిక్ కార్లకు 21శాతం మంది ప్రాధాన్యం ఇచ్చినట్లుగా సర్వే తెలిపింది.భారత్‌లో యూఎస్‌వీల ఆధిపత్యం కొనసాగిస్తుందని.. 64శాతం మంది యూఎస్‌వీలను కొనుగోలు చేయనున్నట్లుగా సర్వేలో చెప్పారు. మార్కెట్‌లో ఎస్‌యూవీల వాటా 65శాతం ఉంది. ఇది రెండేళ్ల కిందట దాదాపు 50శాతం మాత్రమే ఉంది. 34శాతం మంది కొనుగోలుదారులు భద్రతే అత్యంత ప్రాధాన్యం అంశమని పేర్కొన్నారు. కఠినమైన భద్రతా నిబంధనలు, క్రాష్ టెస్ట్‌పై అవగాహన, అధునాతన సెక్యూరిటీ ఫీచర్స్‌తో కూడిన కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పేర్కొన్నారు. 35 శాతం కంటే ఎక్కువ మంది హై-ఎండ్ వేరియంట్‌లకు ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారని సర్వే తెలిపింది. కార్లను కొనుగోలు చేసే ముందు షోరూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లో విస్తృతంగా తెలుసుకుంటున్నారని సర్వే తెలిపింది.52 శాతం మంది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నుంచి.. 35 శాతం మంది సోషల్ మీడియా, 23 శాతం మంది కార్ యాప్‌ల ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు చెప్పారు. దీని అర్థం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కారు కొనుగోలులో తొలి అడుగుగా మారాయని సర్వే అభిప్రాయం వ్యక్తం చేసింది. మార్కెట్‌పై జీఎస్టీ రేట్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చిన్న కార్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కారు ధరలో దాదాపు రూ.లక్ష వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావం టైర్-2, టైర్-3 నగరాల్లో ఎక్కువగా కనిపిస్తున్నది. ఇక్కడ గతంలో కంటే ఎక్కువ మంది కొత్త కార్ల కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నారు. గత నవరాత్రి సీజన్‌లో వాహనాల రిటైల్ అమ్మకాలు 34శాతం పెరిగిన విషయం తెలిసిందే. ఈ సారి మరింత అమ్మకాలు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయి.

# ధనత్రయోదశికి ముందు.. భారీగా పెరిగిన బంగారం ధర



బంగారం భగభగమండుతోంది సామాన్యులను ఊరిస్తున్న పుత్తడిసంపన్నులనూసవాల్‌చేస్తున్నది.బంగారంభగభగమం డుతోం దిసామాన్యులను ఊరిస్తున్న పుత్తడ. సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది.ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇవాళ ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ (%ుఎుఎవతీఝఝు%) బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది.అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.అంతేకాదు, రేపు (అక్టోబర్ 18) ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

